విశాలాంధ్ర పాఠకులకు ఉగాది కానుకలు

నోబెల్ బహుమతి పొందిన
శ్రీ రవీంద్ర కవీంద్రుని అమరకృతి

గీతాంజలి

ప్రసిద్ధ ఆంధ్ర రచయిత - శ్రీ గుడిపాటి వెంకట చలంగారి
అనువాదం వెలువడింది

* శ్రీ చలంగారు 35 ఏళ్ళుగా నిత్య పారాయణం చేస్తున్న గీతాంజలిని గురించి రచించిన విపుల పీఠిక.
* వంగ సాహిత్యంలో టాగూరు గీతాంజలికి ఉన్న స్థానం గురించి శ్రీ సంజీవదేవ్ రచించిన అనుమేళన - ఈ గీతాంజలి ప్రత్యేకత.

వెల: 3 రూపాయలు (పోస్టేజి అదనం)

వివరములకు. సకలసాహితి
హనుమంతరాయ నగర్ - విజయవాడ-2

శ్రీసూర్యఆయుర్వేదనిలయం
వాకి

దుజహరి	దుజధ్వంసి	మోగదళ్ళ
మేహమచ్చలు	మేహపొడలు	మేహవ్యాధులు
ప్రారంభస్థితి 32 బిళ్ళలు రు 4	ముదిరినస్థితి 32 బిళ్ళలు రు 8	ఘండ్లుపుడినస్థితి 30 బిళ్ళలు రు 15

హెచ్చి ధనుః తీర్థాపురం

క్రాంతి మహం తివారి వీధి, మెయిన్‌రోడ్ - పార్వతీపురం



REX

రెక్స్ "పానీయములలో రాజా"
ఆరెంజ్ స్క్వాష్ . లెమన్ స్క్వాష్ లైమ్ జ్యూస్
కార్డియల్ . లెమన్ బార్లి . మరియు సిరపులు
కార్న్ ప్రాడక్ట్స్ కో. (ఇండియా) ప్రైవేట్ లి,
బొంబాయి-1
ఆంధ్రదేశానికి పంపిణీదారులు, వ్యాలీ అండ్ కో., విమిటెడ్.

Arvind
QUALITY FABRICS

షర్టింగులు
పాప్లిన్లు
కోటింగులు &
వివిధ - రంగుల
ప్రింటింగులు

SANFORIZED
REGISTERED TRADE MARK
OF CLUETT PEABODY & CO. INC. U.S.A.

అరవింద్‌మిల్స్ లిమిటెడ్, అహమ్మదాబాద్.
'శాఫారిజ్డ్' ట్రేడ్‌మార్కు రిజిస్టర్డు యూజర్.

కథానిక

కరిమ్రింగిన వెలగపండు!

శ్రీ బి. నాదమునిరాజు

సుకుతీ ! మంచి బుద్ధికలవాడా
కరి ఏనుగు
మ్రింగిన మ్రింగినటువంటి
వెలగపండు !! వెలగపండు
గదరా !! అవునుకదా !

రెండు దశాబ్దాలక్రిందట నేను మూడో తరగతి చదువు తున్నప్పుడు మా మాస్టారుగారు నల్లబల్లమీద వ్రాసిన పద్యంలోని ప్రతి పదార్థాలు నా బుర్రలో అలాగే హత్తుకుపోయినవి. బ్యాంకు వెళ్ళి యాత్రకు వచ్చింది, అమాయకత్వం స్థానే అంతో యింతో విజ్ఞానం స్థానావరం యేర్పరచుకుంది. సాహిత్య మహాసముద్రంలో ఒక నీటి బిందువుగా వలగుటతో పరిగణింపబడుచున్నాను. అయినా గత సంవత్సరం క్రిందటివరకు 'కరిమ్రింగిన వెలగపండు'లోని 'కరి' కర్థం తెలుసుకోలేక పోయాను! కరి, అంటే యేనుగుకాదని నల్లటి పురుగుల సముదాయమని, కరిమ్రింగిన వెలగపండంటే నల్లటి సూక్ష్మజీవులైన ఆకుటకాలు వెలగపువ్వు కాయరూపుగా పరివర్తన చెందేముందే అందుండి ఆ గుజ్జును హరింపజేసి వుత్తి డొల్లని దిగవిడచుటమని నేను తెలుసుకున్నాడు యెంతగానో సంతోషించాను! అవును! జీవితమంతా మనం విద్యార్థులమే గదూ!

చిన్నపైజు గుండ్రటి పెంకాయ పరిమాణంలో నిగనిగలాడుతూ మన నోరూరించి, తీరా పగులకొట్టి చూస్తే మధుర పదార్థం వుండవలసిన స్థలంలో శూన్యత్వం ఆవరించుకునివుంటే మన మెంతగా నిరుత్సాహ పడతాం! నిజంగా బాధకూడవేస్తుంది. మానవుల్లో కూడ యీ కరిమ్రింగిన వెలగపండు సాక్ష్యం యెంతగానో కన్పిస్తుంది! మానవత్వమెప్పుడూ నిర్మలమైన,నిష్కలంకమై వుత్తమగుణాలతో అలరారుతూ వుంటుంది. వెలగపండులోని తీపు - పులుపు రుచుల మిశ్రమమైన మధుర పదార్థంలాగే జీవితంలో కష్ట సుఖాలుంటవి. ప్రవాహసదృశమైన జీవితంలో ఒడిదుడుకు లుండటం అతి సహజమైన విషయమైనా, వాటికి వెంచేలు పడి మానవత్వానికి సహజగుణమైన వున్నతిని పోగొట్టుకోవటం, సర్వ సర్వత్రా జరుగుతున్నది. అదే అవాంఛనీయమైన విషయం! వినాశకారియైన 'కరి' కీటాణువులాగే సమాజాన్ని భరించుకున్న దుష్టశక్తులు మానవునిలోని మానవత్వాన్ని కోల్పోవ చేస్తున్నవి. అనుదినము అనస్రుతంగా మన చుట్టూ జరుగుతున్న అతి సామాన్యమైన సంఘటనలయినవి. వాటిలో మచ్చుకొకటే యీ కథావస్తువు. 'ఇంకెంత సేపీ వుపోన్యాసం?' అని విసుగు పడబోకండి. ఇదిగో కథలో ప్రవేశిస్తున్నాం.

* * *

గోపాల్‌కి నాకు పరిచయం విచిత్రంగా జరిగింది. పరిచయమంటే అతనూ నేను బహుశా హరు తెలుసుకున్నామనిగాదు. ఇద్దరికి మిత్రత్వమైందనికూడాగాదు. మొట్ట మొదటి సారిగా ఒక చిన్న సంఘటనతో అతని రూపు నా హృదయంలో హత్తుకపోయిందని మాత్రమే! హాంటు గోడ్డులో బస్‌యెక్కి ట్రిప్లికేన్ దిగి పోతున్న నొకరోజు. బస్‌నిండా జనమున్నారు. ఒకస్టాపింగ్‌లో అందమైన అమ్మాయొకతె యెక్కింది. పిపాక్ చీర, నీలిరంగు కాటన్ బ్లౌజు, రెండు జడలు, ఎత్తుజడల బూట్లు - కాలేజి గరల్‌లాగుంది. నాచుట్టూ కూర్చున్న నలుగురైదుగురు యువకులు ఒక్కసారిగా లేచినిలుచుని చిరుమోములతో ఆమెకి సీటునాఫర్ చేశారు. ఆమెవంద హాసాన్ని పెదిమల క్రింద దాచుకుంటూ 'థ్యాంక్స్'కూడ చెప్పకుండా ఒక సీట్లో కూర్చుంది; వర్తమాన కాలంలో యిది సహజమైన విషయమే కాబట్టి యెవరూ ఆ సంఘటనను శ్రద్ధగా పరిశీలించలేదు. కాని నా యెదురుగా కూర్చున్న యువకుడొకరు 'ఛస్' మని నవ్వాడు అతని హఠాత్ హాసనానికి అందరితో పాటు నేనూ విస్తుపోయాను. బస్సు ముందుకు సాగింది. మరో ఫర్లాంగు దూరంలో యింకో స్టాపింగ్ వద్ద మోటారు ఆటం, అరవైయేళ్ళ వృద్ధురాలొకతె బస్‌లో ప్రవేశించటం జరిగింది. మాసిన రవిక, చిరుగులు పడుతున్న చీర, ముగ్గుబుట్టలాంటితల కంగిపోయిన నడుము — ఆ అవ్వ విచ్చగత్తెలా అవుపిస్తున్నా టిక్కెట్టు కొని సీటుకోసం దిక్కులు చూచింది. అందమైన అమ్మాయికోసం స్వార్థత్యాగానికి పూనుకున్నవారు ఆవిడ తమ్ముళ్ళాసుకుంటూ సీటుకోసం దిక్కులు చూస్తూ ఉంటే విసుక్కున్నారు. ఆమె తగులుతే తమయిస్త్రీబట్టలు మైలుపడిపోతవేమోనని దడిగోదిగికూర్చున్నారు. కాని - అంతలోనే నాయదురుగుండావున్న యువకుడు - ఇంత క్రితం హఠాత్తుగా నవ్విన తన టక్కువలేచి నిలుచుంటూ "రా అవ్వా! ఇలా కూర్చుంచుగాని" అంటూ ఆమె చెయ్యిచ్చుకుని తన స్థలంలో కూర్చుండబెట్టి తను నిలుచున్నాడు. "మా నాయనే! కెయ్యేళ్ళు వర్ధిల్లు బాబూ!" అవ్వ ఆశీర్వదించింది. మిగిలిన వారు అతనివైపు వింతమృగాన్ని చూచినట్లు ఎగాదిగా చూశారు. నేను దిగవలసిన స్థలం వచ్చి దిగిపోయాను. సంఘటన చాల చిన్నది. ఆ యువకుడెవరో త్రోత్తవాడు. అయినా నా హృదయంలో ఆ సంఘటనా అయువకుడి రూపు పూర్తిగా హత్తుకపోయినవి.

రెండు నెలలు గడచిపోయినవి. ఒక మధ్యాహ్నం పూట గదిలో వంటరిగా కూర్చొని యేదో కథ వ్రాసుకుంటున్నాను. బిల బిలమంటూ అయిదారుమంది యువకులు నా గదిలోకి ప్రవేశించారు. వారందరి చేతుల్లోను హాండ్ బ్యాగులు. గోదావరి వరద బాధితుల సహాయార్థమై విరాళాలకోసం వచ్చిన వారని ఆ హాండీలనుబట్టి తెలుసుకున్నాను.

"ఆకస్మిక విపత్తుకు గురైన లోటి బాధిత మానవులకు మీకు తోచిన సహాయం చేయండి మాస్టారూ!" గొంతులో మధురత, ముఖంలో బాధ, రేగిన తల, మాట్లాడే యువకుడికేసి పరకాయించి చూచాను. అతడ్ని వెంటనే గుర్తుపట్టేశాను. ఆ నాడు బస్‌లో కనిపించి, తన చిన్ని చర్య ద్వారా నా హృదయంలో ఒక బలీయమైన ముద్రవేసినయువకుడితడే! అంతో యింతో డబ్బుయిస్తేవాడువెళ్ళిపోతారు. అతడితో కొంతసేపు మాట్లాడించాలనిపించింది నాకు. అందుకనే అన్నాను "ఈ విరాళాలన్నీ బాధితులకే చేరుతవని హామీ యెక్కడుంది? సంచిట్లో సమారాధన అన్నట్లు ఇటువంటివాటిని అడ్డం పెట్టుకొని తమ పంట పండించుకుంటారు."

నా మాటలు విన్న అతడిముఖం ఎర్రబడ్డది. కోపం, నామీదనూలి అతని ముఖభావాల్లో నేను చదువుకున్నాను. "ఎంత యిదిగా మాట్లాడారండీ! మానవుల్లో అలాటివారు కూడ వుంటారా? హృదయమున్నవా డెవడు అలాటి లేకి పనిచేయడు చూడండి" అతడు జోబులోంచి రామకృష్ణ మిషన్ వారు ఆ గ్రూపు కిచ్చిన యోగ్యతా పత్రాన్ని తీసి చూపాడు. అతడి గొంతులో తారాడిన బాధను గమనించిన నేను అనవసరంగా నోరిందుకు జారానా అని మనసులోనే బాధపడుతూ, జోబులోనిచిల్లర తీసి హుండీలో వేస్తూ "మీ పేరు?" అతడ్ని అడిగాను.

"నాపేరు గోపాల్. ఇదిగో వీరి పేరు రామకృష్ణ, సారంగపాణి, సుబ్బారావు, నరసింహారావు. మీ కింకా నమ్మకం కుదరలేదట్లుంది. రామకృష్ణమిషన్ వారికి వ్రాసి తెలుసుకోండి. థ్యాంక్సు చెప్తామండీ!" అతడు విసురుగా వెళ్ళిపోయాడు. ఆయువకులు అతన్ననుసరించారు. నేను నిశ్చాంతపోతూ అలానే నిలుచున్నాను!

మనుష్యుల్ని, వారి ప్రవర్తనల్ని చూచి వారి మనోగత భావాల్ని గమనించాలనే ఆరాటపడే మనస్తత్వింగల వాడ్ని కాబట్టి ఆరోజు గోపాల్‌ను గురించి చాలసేపే ఆలోచనచేశాను. కర్తిలాంటి యువకుడు. సమాజంలోని యే మాలిన్యం అంటని చిగురుటాకు - ఇని అతణ్ణి గురించి నా ఆలోచనలు చేసిన నిర్ణయాలు.

గోపాలుకు, నాకు స్నేహమేర్పడే అవకాశాలు రాకున్నా అతడు చాల సార్లు నా దృష్టిపథాన పడుతుండేవాడు. నగరంలో జరిగే ప్రతి సాంఘిక కార్యక్రమంలోను అతనికి పాలుండేది! అతడి వుత్సాహ ఆకాశాలు నాకు ఎత్తయిన పర్వత శ్రేణులనుండి గలగల ప్రవహించే ప్రవాహాన్ని గుర్తుకు తెస్తుండేవి.

ఒక సాయంత్రం నేను మెరినాలో పచార్లు చేస్తోంటే, ఒంటరిగా కూర్చుని కన్నార్పకుండా కడలికేసి చూస్తున్న గోపాల్ అవుపించాడు. నేను ముఖంలోకి చిరునవ్వు తెచ్చిపెట్టుకొని అతడ్ని సమీపించాను.

"గోపాల్‌గారూ!" నా పిలుపుకు యేమరుపాటునవున్న అతడు ఉలిక్కిపడి అంతలోనే తేరుకుని నావైపు చూచి చిరునవ్వు నవ్వాడు. ఆ నవ్వులో నాకు ఆప్యాయత కంటే మామూలు మర్యాద మాత్రమే ఎక్కువగా అవుపించింది. అతడి ప్రక్కనే తడియిసుకలో కూర్చున్నాను.

"వరదబాధితులకు మీ గ్రూప్ వారెంతమాత్రం సహాయం చేయగలిగారు?" అతడితో సంభాషణలోకి దిగాలనే వుద్దేశంతో ప్రశ్నించాను నేను. "రండు వేలు." నిర్లిప్తంగా జవాబిచ్చిన అతడుమరో క్షణానికల్లా నావైపు నూటిగాచూచి "మమ్మల్ని గురించి మీకుదర్యాప్తు చేశారా?" ప్రశ్నించాడు. అతడి ప్రశ్నలో నేను నిగ్గుపడిపోయాను. జవాబుగా ఒక పొడినవ్వు నవ్వి క్షమించమన్నాను. తర్వాత ఒకటి రెండు గంటలసేపు మా సంభాషణ కొనసాగింది. వివిధ సాంఘిక రాజకీయ విషయాల మీదనే మామాటలు కొనసాగినా గోపాల్‌ని గురించి కూడ కొద్దిగా తెలుసుకున్నాను. అతడు ఒక మధ్యతరగతి వుద్యోగస్తుడి కుమారుడని, కాలేజీలో థర్డ్ యియర్ చదువుతున్నాడనీని.

ఆరోజునుంచి అప్పుడప్పుడు మేమిద్దరము మెరీనాలో కలుసుకుంటూ వుండేవాళ్ళం. ఎప్పుడూ యెక్కువగా మాట్లాడేది నాతోనే! అతడు ముక్తసరిగా మాట్లాడేవాడు. అతని పరిచయంతో అతని హృదయపు లోతులకు నేను వెళ్ళానని భావించేవాణ్ణి! అతడిది సున్నితమైన హృదయం. పసులకిస్టాలు, బాధే గాథగాగల అశేష ప్రజానీకపు అనుదిన కష్టాలు అతణ్ణెంతో బాధకలుగచేసి ఆలోచనలు రేకెత్తింపచేసేవి. ఆ లేత హృదయంలో యేవేవో ఆశలు, ఆశయాలు వున్నత్తుగా బిబ్బంభించేవి. విద్యార్థిదశలోవుండి నిస్వార్థంగా కులసహోదరులతో శాలం గడపవలసిన అతడి ధోరణికి నేను ముగ్ధుణ్ణయి పోతూవుండేవాణ్ణి. దేశంలో యిలాంటి యువకులు కొన్ని కందలుకుంది వుంటే చాలదూ? అని నాలో నేనే ప్రశ్నించుకునేవాణ్ణి.

నిజంగా గోపాల్ మానవత్వానికి దర్పం లాంటివాడు.

... ...

రోజుగాకున్నా తరచు కనుపించే గోపాల్ హఠాత్తుగా అవుపించటమే మానుకున్నాడు. కారణమేటాయని కలుమార్లు ఆలోచించానుకూడ. కొంపదీసి యీ యౌవ్వనోద్రేకం యేవువ్యక్తి ప్రవాహంలోనోపడి కొట్టుకుపోలేదు కదా!

ఒకరోజు పనిగట్టుకొని కాలేజీకి వెళ్ళి విచారించాను. అతనితండ్రి చనిపోయాడని టెలిగ్రామ్‌వస్తే యింటికెళ్ళాడని, మరింక కాలేజీకి రాలేనని మిత్రులకు వుత్తరంకూడ వ్రాశాడని తెలిసింది.

ఆతర్వాత గోపాల్‌సంగతే నాకు తెలియకుండా పోయింది. యౌవ్వనోద్వేగం చిందులుద్రొక్కుతూ వుత్సాహభరితులైన యువకుల్ని చూచినప్పుడల్లా నా హృదయంలో గోపాల్‌ను గురించిన ఆలోచనలు చెలరేగేవి. ఏనాడైనా అతన్నిగురించిన వార్తలు నేను వినగలనని-అతని భావిజీవితం పుష్కలంగా వుండి, కనులు మిరుమిట్లుగొల్పించక తప్పదని నేను పూర్తిగా విశ్వసించేవాణ్ణి.

* * *

అయిదారేళ్ళు గడచిపోయినవి. నా జీవిత మజిలీల్లో తిరిగి నేను స్వగ్రామం చేరుకున్నాను. పల్లెటూరు శోభ, పట్నవాసపు సౌకర్యాలు కలిగియున్న మా స్వగ్రామం పాత కొత్తల మేలు కలయికగా అవుపిస్తూ వుంటుంది. హైస్కూలు, పోలీస్ స్టేషన్, పోస్టాఫీసు, సబ్‌రిజిస్ట్రార్ ఆఫీసు అన్నీ వున్నాయి మావూర్లో. ప్రక్కనే ప్రవహించే పాపాఘ్ని నది-ఆకుతోటలు - గోరుశాలువలు, నిజంగా మావూరిని చూచి నేను గర్విస్తూ వుంటాను.

కొన్నిరోజులకు మావూరిలో పెద్ద అలజడి ప్రారంభమయింది. తీరా విచారిస్తే సబ్‌రిజిస్ట్రార్‌ను గురించి! ఎవరి నోటంట విన్నా అతనిగురించిన గాథలే! రెండు చేతులతోను లంచాలు లాగుతాడని, మానవత్వ మేలాంటిదో మచ్చుకయినా అతనిలో కనపించదని, దయాదాక్షిణ్యాలతనికి యే కోశాన లేదని విపరీతమైన ప్రచారం ప్రారంభమయింది. సబ్‌రిజిస్ట్రార్ ఆఫీసుతో నాకెప్పుడూ పనిపడేది కాదు; అతడెవరో నేను చూడనుకూడ లేదు. కాని చుట్టూ వార్తలప్రభావం నాహృదయంలో అతని వూహాస్వరూపాన్ని ముద్రితం చేసింది. పొట్ట పెంచుకుని, గ్రద్దముక్కుతో - లాలసపూరితమైన రెండ్రని కళ్ళతో చిన్నపైజు రాక్షసుడిలా వుంటాడు కాబోలు ఆ సబ్‌రిజిస్ట్రార్ అనినేను భావించుకున్నాను!

ఒక వెన్నెల రాత్రిలో భోజనం ముగించి పిమ్మట ఆలా రామాలయం వైపు నడిచాను. గుడిముందు వసారాలో మావూరి పెద్దలు అయిదారుగురు ఓ గుంపు యువకులు కూర్చుని యేదో తీవ్రంగా చర్చించుకుంటున్నారు. నా రాకను గమనించిన కరణంగారు సాదరంతో కూర్చోమని ఆహ్వానించారు. నేనుకూర్చుని వారి సంభాషణల్నే ఆలకిస్తున్నాను.

"మొన్న పూరికొంప అమ్ముతే గవర్నమెంటోరిజు పదిరూపాయలైతే యీయనకు ఇరవై యివ్వాలట! మూడు రోజులుతిరిగినా ఆ ముడుపు చెల్లించిన తర్వాతే పని అయింది" ఒక లైకు యువకుడు తన అనుభవాన్ని ఆవేశంతో చెప్పాడు.

"అయినా మనిషికంత దురాశవుండకూడదు. పనినిబట్టి పాతికో పరకో మనమే యివ్వనూ! నా అరవైయేళ్ళ సర్వీసులో యిటువంటి వుద్యోగస్థుడ్ని నేను చూడలేదంటే నమ్మండి!" కరణంగారు తాపీగా అన్నారు.

ఎప్పుడోగాని మాట్లాడని మా మునసబ్‌గారు మీసాలు సవరించుకొని "కానండి. రేపే ఒక పిటిషన్ వ్రాసి పంపేస్తాం! ఎన్నాళ్ళని" తన తీర్పును నింపాదిగా యిచ్చారు.

మునసబ్‌గారి తీర్పుకు అందరూ ఒక్కసారిగా తమ ఆమోదాన్ని తెలియబరచారు.

"ఇంతమంది గ్రామస్థులు ఏకంగా మహజర్ పంపితే అతని వుద్యోగం వూడిపోక తప్పదు. అతడి సంబాధన మీద ఆధారపడింది యెందరో! ఒక కటుంబాన్ని కటుంబాన్నే తునచర్య ద్వారా దిక్కులేని దాన్నిగా చేసిన వారవుతాం. తేపొకసారి వెళ్లి అతగాడ్ని హెచ్చరిస్తాం! సరిగా నడచుకోకపోతే జరిగే ఫలితాన్నికూడ వివరిస్తాం. విన్నాడా సరే! లేక పోతే అలాగేచేస్తాం!" నేను చెప్పాను.

నా మాటలకు చాలమంది అంగీకారమే వెలిబుచ్చినా కొందరు గునుసుకున్నారు.

"చేసిన తప్పులు క్షమించి మరోసారి అలా ప్రవర్తించకుండా వుండమని చెప్పటం మన కనీసధర్మం" అసంతృప్తి కనబరచిన వారి నుద్దేశించి అన్నాను నేను.

"సరే! మేమంతా అంగీకరిస్తున్నాం. చదువుకున్నవాడివి, బుద్ధిమంతుడివి. రేపు నీవే వెళ్లి అతగాడికిచ్చే హెచ్చరికేదో యిచ్చేసేయ్!" కరణంగారు నన్ను నిర్దేశించారు.

మరునాడు మధ్యాహ్నం సబ్‌రిజిస్ట్రారు ఆఫీసుకేసి నడుస్తున్నాను. నా మనసంతా ఆ సమస్యమీదనే కేంద్రీకరింపబడివుంది. మానవులెందుకిలా పశువుల్లా ప్రవర్తిస్తారు. సబ్‌రిజిస్ట్రారు జీతం నూటపాతిక, అతనడగకున్నా ఆలబాటు ప్రకారం యిచ్చే మామూళ్లు యంత తక్కువన్నా మరో యాభై వుంటుంది. ఎందుకు సంతృప్తి పడరాదు? అనుకుంటూ నడుస్తున్నాను.

"అడక్కుండానే లోపలికి వెళ్ళాలే, ఏం కావాలి చెప్పండి మీకు?" విళ్ళ జవాను ద్వారం దగ్గర నిలేశాడు నన్ను.

నాకెందుకో హఠాత్తుగా కోపం వచ్చేసింది. "ఛీ! దారికడ్డం లేదోయ్" అంటూ గదమాయించాను.

వాడు ఆశ్చర్యంలోంచి తేరుకోక ముందే నేను లోనికి నడిచాను. ఈ రభస విని తన సింహాసనం మీదినుంచి తల యిటు త్రిప్పి నావైపు చూశాడు సబ్‌రిజిస్ట్రారు. అప్పుడే సరిగ్గా నేను అతనివైపు చూశాను. హఠాత్తుగా నెత్తిన పడుగుపడ్డట్టయింది నా పని! కళ్ళు నులుముకొని మరీ చూశాను. నేను కలకనటంలేదు గదా ... కాదు కలకాదు. యథార్థమే "రండిమాస్టారూ!" సబ్‌రిజిస్ట్రారు గోపాల్ నన్ను ఆప్యాయతతో ఆహ్వానించాడు.

నా కక్కడ మరోక్షణమైనా నిలుచో బుద్ధివేయలేదు. గిర్రున వెనుదిరిగి నడిచాను. నా వెదాలు అప్రయత్నంగా "కరిమింగిన వెలగపండు" అని గొణుక్కున్నవి.

ప్రకృతి - పర్వము

'భాను'

ఉగాది పండుగ
జగాన నిండగ
ప్రకృతి ముఖమున
పువ్వులు పూసెను
ఉగాది పండుగ
జగాన నిండగ
తెలుగుల మనసులు
గలగల మొరసెను

మామిడిగుత్తుల ఆసనాలపై
తుమ్మెగసములుకొలువులుతీర్చి
ఝుమ్మనుకమ్మని నిస్వనములలో
కలకంఠులను ప్రేరేపించెను.

పల్లవఖాదులు గొంతులు విప్పి
ఉల్లాసముగా వృక్షాగ్రాలపై
సల్లాపముల సత్కరించెను.

వనముల శోభల వన్నెకెక్కెను
మనముల చేతులు నోటికెక్కెను
వేపపూవుల వింత వాసనలు
పాపల పెద్దల నాకర్షింప
వేపపూవులే పండుగలోన
ప్రధానంబగు పరికరమాయెను.

జీడిమామిడి పూతల సొగసు
పోడిమి నిండిన తోటల వయసు
రంగురంగుల వింత వింతల
పూవుల మనసుల నాకర్షింపగ
ఉగాది పండుగ ఉత్సాహ
భరమున
తెలుగు మనస్సుల ముదము
నించెను.

మల్లెమొగ్గలు సన్నజాజులు
మొల్లపూవులు మొగలిరేకులు
గడ్డిమొక్కలు గ్రుడ్డిపూవులు
ఉగాది పండుగ ఉపహారాలే!
'ప్రకృతి - పండుగ'
సాయుజ్యంబు
విశ్వములోన వినూత్నవై భరి
ఆంధ్రుల ప్రత్యేక పర్వములోన
అందుకే ఉగాది అతి
ప్రాముఖ్యము!

ప్రశ్నల వర్షం

'దేవప్రియ'

నిట్టూర్చే హృదయాలూ
వర్షించే నయనాలూ

అసలే లేక,
ఎర్రని క్షితిలో మిళితమవుతూ
సాయంకాలపు దీర్ఘఛాయల్లా
ఈవిశాల మానవులఎడారిదాటిపోయేము

బ్రతుకుతరుమగా, మృత్యువువికటించగ,
ఒంటరి కాటుకచీకటిలో పిరికినాటసారిలా
అడవుల కాసిన వెన్నెల పోలిక,
మరుభూముల పరీభ్రమించి,

వేలకొలదిగా, దిక్కులనిండా,
ఆకాశంలో పట్టణాలలో
దూరంగా ఆ ఎల్లెలలోన
మినుకు మినుకుమను వెలుగుల్లోను

తడుముకొనుచు పడిపోయేము
తడబడి అడుగులు జారేము.
ఎందరి తలయంపిన వెల్గితిమి!
ఎందరికై ధూపమ్ములమైతిమి!

ఎవ్వడు కానని చీకటిలోన
ఎందరికో కరదీపమ్ముల మైతిమి
మరడే సూర్యుని నీడల్లోన
మరిగే గుండెతో కలలెన్నోకన్నా

నందనవనమ్ము, సుందరసౌధం
అనాఘ్రాణిత నవప్రసూనం
వాడనిముఖాలూ, రేగని కురులూ
జీవం, ప్రాణం, ఆరుణారోగ్యం

తొణికిసలాడే అమ్మలు, అక్కలు
కిలకిలలాడే తమ్ములు చెల్లులు
గగనవీథి సంగీతంనింపే
పక్షుల గుంపులు, వెన్నెల తుంపులు

రాతిరిమునిగిన లోకంచాటున
వెలిగేగగనంమధ్య చీకటిలో
ఏ ఏ వెలుగులు దాగున్నాయో?
ఏ ఏ వెలుగులు కానున్నాయో?

నిద్దుర బరువుకు నిశ్చలమైన
రెప్పలచాటున ఏవో వూహలు
గుండెల్లో లోపల వీణలు
ఊహలు, ఊసులు, సంకెతాలు

హృదయమునూపే కావ్యఖండికలు
తలపగలేసెడి ప్రశ్నలవర్షం
దారుణక్షుత్తూ, భీకరతృష్ణా
వేగమువోలె వేదనవోలె

గుండెలుఅలిసే స్వప్నమువోలె
ఏమిటి బ్రతుకొక మహాసమస్య?
ఎవడో దుష్టవిధించిన శిక్ష?
వదలనిపాశం? విడువనిచిక్కు?

శేషంతప్పని భాగహారం?
గుడుగుడుగుంచం గుండేరాగం?
ప్రశ్నల వర్షం
ఘనశరపాతం

హోటల్
గోకుల బృందావనము
ప్రశస్తమైన కాఫీ, భోజన. వసతి గృహము
బృందావనము :: నెల్లూరు.
అధునాతనమైన వసతులు - విశాల ఆరామము - శ్రేష్ఠతరమైన భోజనము
లభించగలిగి అందుబాటులో నున్న హోటల్
ఫోను నెం. 213.

బాల సాహిత్యంలో కేంద్ర ప్రభుత్వ బహుమతి పొందిన
శ్రీ బి. వి. నరసింహారావు బి. ఎ. బి. ఇడి., గారి రచనలు

* పాలబిడి పాటలు	0 - 50
* బాల రసాలు	0 - 50
* చిన్నారి లోకం	0 - 50
* పూల బాలలు	0 - 50
* అవూ హరిశ్చంద్ర	0 - 50
* నా కథలు	1 - 00

పోస్టేజి అదనం :
వలయువారు :
సకల సాహితి
హనుమంతరాయ నగర్, విజయవాడ - 2.